

నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు..

జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు..

- డా॥ బీఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 78 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (23-01-2022) పేజీలు : 8

# కోవిడ్ పరీక్ష కేంద్రాలు పెంచాలి

**- ట్రాక్ అండ్ ట్రేస్ విధానం అవసరం**

**- టీడీపీ అధినేత నారా చంద్రబాబు త్వరగా కోలుకోవాలి**

**- జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



**అమరావతి / హైదరాబాద్, (జనస్వరం) :** దేశంలోను, తెలుగు రాష్ట్రాలలో నమోద వుతున్న కోవిడ్ రోగుల గణాంకాలు ఆందోళనకరంగానే ఉన్నాయని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు, అందించే ఆరోగ్య సిబ్బంది ముఖ్యంగా డాక్టర్లు, వైద్య సహాయకులు, వైద్య విద్యార్థులతో పాటు పోలీసులు, స్థానిక సంస్థల సిబ్బంది, మీడియా ఉద్యోగులు అధిక సంఖ్యలో కోవిడ్ బారిన పడుతున్నారని వస్తున్న వార్తలు విచారం కలిగిస్తున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయవేత్తలు కూడా కోవిడ్ బారినపడుతుండడం దీని తీవ్రతను తెలియచేస్తోందన్నారు. టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కూడా కరోనాతో అస్వస్థతకు గురికావడం విచారకరమన్నారు. ఆయన త్వరగా కోలుకుని ప్రజల కోసం ఎప్పటిలాగే పని చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు మరింత అప్రమత్తతతో కోవిడ్ నివారణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కోవిడ్ పరీక్షలు పెంచడం ద్వారా వైరస్ సోకినవారిని గుర్తించి వైద్యం చేసే అవకాశం కలుగుతుందన్నారు. ఇందు కోసం పరీక్ష కేంద్రాలు పెంచాలన్నారు. మొబైల్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉంటుందని, అలాగే కరోనా మొదటి వేవ్ సమయంలో పాటించిన ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలియజేశారు. ఏపీలో రాత్రి వేళ కర్ఫ్యూ, సమావేశాలు, వేడుకలపై పాక్షిక నిషేధాలు ఉన్నప్పటికీ పాఠశాలల్లో తరగతుల కొనసాగింపు ప్రస్తుత తరుణంలో వాంఛనీయం కాదన్నారు. కోవిడ్ ఉధృతి తగ్గే వరకు తరగతులను వాయిదా వేయ వలసిందిగా కోరారు. పిల్లలకు వాక్సినేషన్ పూర్తి కాకపోవడం, వారిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండడం వంటి అంశాలు దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవలసిందిగా వైసీపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్లిష్ట తరుణంలో మద్యం దుకాణాలను మరో గంట పాటు అదనంగా తెరిచి ఉందాలని ఆదేశాలు జారీ చేయడం రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత వైఖరిని వెల్లడిస్తోందన్నారు. ఈ సమయంలో ప్రజలకు నిత్యావసరాలు ఎలా ఇవ్వాలి.. వైద్య సేవలు మెరుగుపరిచేందుకు కార్యాచరణ ప్రకటించాలన్నారు. అవి లేకుండా మద్యం అమ్మకాలపై దృష్టి పెట్టడం ఏమిటి.? అని ప్రశ్నించారు.


**అందరూ జాగ్రత్తలు తీసుకోవాలి :**

ప్రజలంతా కోవిడ్ నిబంధనలు పాటించాలని, మాస్క్ లేకుండా దయచేసి బయటకు రావద్దని, భౌతిక దూరం పాటించలని, వృద్దులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో ఉన్న వారు, పిల్లల విషయంలో అప్రమత్తత పాటించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# పిల్లల్ని కాపాడాల్సిన బాధ్యత లేదా?

**- విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై ముఖ్యమంత్రికి దూరదృష్టి లేదు**

**- జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**



**విజయవాడ, (జనస్వరం) :** కరోనా థర్డ్ వేవ్ ఆందోళనకరంగా ఉందని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. విద్యా సంస్థలను కనీసం ఈ నెలాఖరు వరకూ మూసివేస్తేనే విద్యార్థులను ఈ వైరస్ బారి నుంచి కాపాడుకోగలమని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మాత్రం - కేసులు పెరిగితే చూద్దామని చెప్పడం ఆయన బాధ్యతారాహిత్యాన్ని తెలియచేస్తోందని తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం బాధ్యత లేదనే విషయం అర్థమవుతోందన్నారు. దేశంలో పలు రాష్ట్రాలు ఇప్పటికీ విద్యా సంస్థలను మూసివేసి ఆన్లైన్ విధానంలో తరగతులు నిర్వహణపై మార్గదర్శకాలు ఇచ్చాయని, ఆ మాత్రం దూరదృష్టి కూడా ఏపీ సీఎంకి లేకపోయిందన్నారు. రోజుకి 4 వేలకుపైగా కొత్త కసులు రాష్ట్రంలో నమోదవుతున్నాయని, దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయన్నారు. రోజువారీ పాజిటివిటీ రేట్ 16.28 శాతం నుంచి 19.65 శాతానికి పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయన్నారు. ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్న విషయాన్ని విస్మరించవద్దని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలను స్కూల్స్, కాలేజీలకు పంపించడం రిస్క్ అవుతుందన్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రి- వ్యాక్సిన్లు ఇస్తున్నాం కాబట్టి స్కూల్స్ తెరుస్తామంటున్నారు. 15-18 సంవత్సరాల మధ్య పిల్లలకు వ్యాక్సిన్ మన రాష్ట్రం కంటే మహారాష్ట్రలో ఎక్కువ మందికి వేశారు. అక్కడే విద్యా సంస్థలను మూసివేశారు. తెలంగాణ, తమిళ నాడు, కర్ణాటకల్లోనూ వ్యాక్సిన్ అందిస్తున్నారు.

2


రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి 4

చదువు చెప్పే గురువులను పోలీస్ స్టేషన్లో బంధిస్తారా? 5

రాజకీయ లబ్ధి కోసమే పదవి విరమణ వయోపరిమితి పెంపుదల 7

13 లక్షల మంది ఉద్యోగస్తులకు వెన్నుపోటు పొడిచిన సీఎం జగన్ 8


# జనస్వరం క్యాలండర్‌ను ఆవిష్కరణ



**అనంతపురం, (జనస్వరం) :** జిల్లా కార్యాలయంలో జనసేనపార్టీకి అనుబంధంగా న్యూస్ అందిస్తున్న జనస్వరం న్యూస్ వ్యవస్థాపకులు సాకే నరేష్ జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. సాకే నరేష్ తాము చేస్తున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. అలాగే త్వరలోనే జనస్వరం మ్యాగజైన్‌ను ప్రతి నెలా ప్రింటింగ్ చేసే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. టి.సి వరుణ్ మాట్లాడుతూ ఒక సామాన్య జనసైనికుడు సాకే నరేష్ ఒక మీడియా వ్యవస్థను ప్రారంభించి జనసేన పార్టీకోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. గతంలోనే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనస్వరం గురించి తెలుసుకొని నరేష్‌ను అభినందించిన విషయం తెలిసిందే. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న నరేష్ అనంతపురం జిల్లా వాసి కావడం మాకు గర్వకారణం. త్వరలోనే జనస్వరం న్యూస్ అభివృద్ధి చెందాలని, వారు అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుతూ ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం జనస్వరం న్యూస్ క్యాలండర్‌ను ఆవిష్కరించారు.

2

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా జనసైనికులు



**నెల్లిమర్ల, (జనస్వరం) :** నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలంలో తాళ్ల పేటలో ఇల్లు దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు జనసేన పార్టీ తరఫున

2

# పవన్ కళ్యాణ్ కోసం ఆశగా ఎదురుచూస్తున్న ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు

ఆంధ్రప్రదేశ్‌లో రివర్స్ పీఆర్సీపై ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఐఆర్ కంటే తక్కువ ఫిట్‌మెంట్ ప్రకటించడంపై ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఆర్ఏ కోత, సీసీఏ ఎత్తివేత, క్వాంటం పెన్షన్‌లో మార్పులు చేస్తూ జారీ అయిన జీవోలను అంగీకరించబోమని ఉద్యోగ సంఘాల నేతలు తేల్చి చెప్పారు. సంక్రాంతి పండుకకు ముందు ఉద్యోగులకు తీపి కబురు అంటూ జగన్ సర్కార్ హామీ ఇచ్చింది. తీరా జీవోలు విడుదల చేయడంతో ఉద్యోగులు ఎంత నష్టపోతున్నారనే విషయం తెలుసుకుని ఉద్యమ కార్యాచరణకు సన్నద్ధం అవుతున్నారు. అయితే ఉద్యోగులు తమ సమస్యలపై ఆందోళన చేసిన క్రమంలో ప్రధాన ప్రతిపక్షం టీడీపీ వారికి మద్దతు ఇవ్వలేదు. మరోవైపు ఉద్యోగ సంఘాల్లోని కొందరు నేతలే వైసీపీ అధికారంలోకి రావడానికి రెండు చేతులతో ఓట్లు వేశామని చెప్పుకున్న నేపథ్యంలో.. వీరికి టీడీపీ మద్దతుగా నిలవడం లేదు. అయితే ఏపీలో ఎక్కడ ఏం జరిగినా.. ఎలాంటి సిట్యుయేషన్‌లో అయినా సరే ప్రజలకు అండగా నిలబడుతున్నది, వారి తరుపున పోరాటం చేస్తున్నది జనసేన పార్టీ మాత్రమే. దీంతో ప్రభుత్వంపై పోరుబాటకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు కోసం ఎదురు చూస్తున్నారు. ఉద్యోగ సంఘాల్లోని కొందరు నేతలు తమ డిమాండ్లు, ప్రభుత్వ వైఖరిని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల విషయంలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా జనసేన పని చేస్తున్నందున తమ సమస్యలను పవన్ దృష్టికి తీసుకువెళితే.. జగన్ సర్కార్ పై ఒత్తిడి పెరుగుతుందని ఉద్యోగ సంఘాల నేతలు భావిస్తున్నారు.



## ఓ ప్రభుత్వ ఉద్యోగి ఆర్తనాదాలు

### రాష్ట్ర ముఖ్యమంత్రికి నా ఆర్తనాదాలు

కరోనా అని ఆర్థిక సంక్షోభం అని సాకులు చెపుతున్నారు. మరి ఈ ఆర్థిక సంక్షోభంలో మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకి జీతాలు తీసుకుంటున్నారుగా వాళ్ళకి వర్తించదా?? దేశంలో సీఎంకి అయినా 78 మంది సలహాదారులు ఉన్నారా?? మరి వాళ్ళని కూర్చోపెట్టి నెలకు 2.5 నుండి 3.0 లక్షలు ఇవ్వటానికి ఏ ఆర్థిక సంక్షోభం వుండదు కదా.. జనాన్ని సోమరిపోతులుగా మార్చి నెల నెలా ఇచ్చే పథకాలకు ఏ ఆర్థిక సంక్షోభం లేదు. ఉద్యోగుల దగ్గరకు వచ్చేటప్పటికి మాత్రం గుర్తుకు వచ్చింది అన్నమాట ఈ సంక్షోభం. మరి మా జీతాలు తగ్గించినట్లుగా పెట్రోలు, పప్పులు, ఉప్పులు, వంట నూనెలు, కూరలు, పండ్లు, వంట గ్యాస్, ఇంటి పన్నులు, ఇంటి అద్దెలు, బస్ ఛార్జీలు, రైల్ ఛార్జీలు కూడా వెంటనే తగ్గించండి. అయ్యా మా పిల్లలకు కూడా అమ్మ ఒడి, మా అమ్మ నాన్నలకు వృద్ధ్యాప్య పెన్షన్, మా కుటుంబ0లో కూడా పొలం పనులు చేసే వారికి రైతు భరోసా ఇవ్వండి. మా నుండి ఏ విధమైన సొమ్ము వసూలు చేయకుండా వైద్యం ఫ్రీ గా చేయించండి. పేదలకు ఇల్లు లిస్ట్ లో మాకు కూడా ఇల్లు ఇవ్వండి. అప్పుడు మీ పీఆర్సీ కరెక్ట్ అని ఒప్పుకుంటాము. సెంట్రల్ గర్నమెంట్ ప్రకారం హెచ్ఆర్ఏ ఇస్తున్నామన్నారు, ఆ ప్రకారంగా డీఏ, బోనస్ మిగతా అలవెన్స్‌లు కూడా ఇవ్వాలి కదా.. మరి వాటి మాట ఏమిటి ???

## ఎడిటోరియల్

ప్రతి చిన్న విషయానికి ప్రెస్ ముందు వచ్చే ఆ పెద్ద మనుషులు ఇపుడు ఎందుకు అని ముందుకు రావడం లేదు. ఐ.ఆర్ కంటే తక్కువ ఫిట్మెంట్ ఇవ్వడమే కాకుండా, ఇంటి అద్దె భత్యాలను తగ్గించడం, డిఏ లు ఇవ్వకపోవడం దేశంలోనే మొదటి సారి. గతంలో పాదయాత్రలో సీపీఎస్ రద్దు చేస్తా అని మాటిచ్చి, తీరా మాకు వాటి గురించి అవగాహన లేక మాట ఇచ్చాం, ఇపుడు మాట తప్పుతాం అనడం మీ అవివేకతనానికి, సిగ్గుకి నిదర్శనం. మా ఉద్యోగుల జీవితాలు మారుస్తావని బ్యాలెట్ కవర్లో నీకు ఓటేస్తే ఈ రోజు మమ్మల్ని రోడ్డుకి ఈడ్చావు. ఇంకోసారి నీకు ఓటు వేయడం అంటే నేను సామాజిక ఆత్మహత్యకు పూనుకోవడమే..

– ఓ ప్రభుత్వ ఉద్యోగి




(మొదటి పేజీ తరువాయి)

## పిల్లల్ని కాపాడాల్సిన బాధ్యత లేదా?

ఆయా రాష్ట్రాలు విద్యార్థుల క్షేమం కోసం సెలవులు పొడిగించాయి. ఎన్నో జాగ్రత్తలు తీసుకొనే వైద్య కళాశాలల్లోని విద్యార్థులే కోవిడ్ బారిన పడుతున్నారు. మరి స్కూల్ పిల్లల పరిస్థితి ఏమిటి? ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో భౌతిక దూరం అమలు చేయడం లేదు. పాఠశాలల్లో శానిటైజర్లు అందుబాటులో ఉంచడం లేదు. అలాంటప్పుడు స్కూల్స్ తెరవడం సమంజసమా? ఇప్పటికిప్పుడు విద్యా సంస్థలు తెంవాలి.. పరీక్షలు నిర్వహించాలనే మొండి ధోరణిని విడిచిపెట్టి విద్యార్థుల సంరక్షణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని తెలియజేశారు.

## జనస్వరం క్యాలండర్‌ను ఆవిష్కరణ

ఈ కార్యక్రమంలో రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, అనంతపురం రూరల్ కన్వీనర్ రామాంజనేయులు, జనసేన నాయకులు రవి, మురళి, మహేంద్ర, మనోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా జనసైనికులు

పూసపాటిరేగ మండలం టీం తమ వంతు సాయంగా రైస్ ప్యాకెట్ లు, దుప్పట్లు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశస్వి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ మండల నాయకులు బూర్లు విజయ్ శంకర్, గుడివాడ జమ రాజు జిల్లా యువజన విభాగం నాయకులు లోకల్ బాయ్ ప్రసాద్ మండల యువజన నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి?

### జనసేన నాయకులు గోగన ఆదిశేషు

**బాపట్ల, (జనస్వరం) :** మంగళవారం బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగులు సమావేశం నిర్వహించారు. జనసేన నాయకులు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్రంలో పదో తరగతి నుంచి పీజీ వరకు చదువుకొని ఉద్యోగాలు లేకుండా ఇబ్బంది పడుతున్నా దివ్యాంగులందరికీ ప్రభుత్వం ఉద్యోగం ఇప్పించి అంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని సీఎం జగన్‌ని జనసేన నాయకులు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. దివ్యాంగుల జనసైనికులు ఇమ్మడిశెట్టి మురళీ కృష్ణ, గంటా నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తణుకులో జనసేనపార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**తణుకు (జనస్వరం) :** నియోజకవర్గం 7వ వార్డు ఇందిరమ్మ కాలనీలో జనసేన పార్టీ తరపున నిర్వహించిన ముగ్గుల పోటీలలో కాలనీలోని మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంతో సంక్రాంతి సంబరాల్లో పాలుపంచుకున్నారు. జనసేన పార్టీ నాయకులు అనుకుల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో అత్తిలి గ్రామ సర్పంచ్ గంటా విజేత, అర్జునుడుపాలెం సర్పంచ్ పోతుల గంగాధరం గంటా నాగరాజు, స్థానిక పెద్దలు పోతుల కాశీ అన్నపూర్ణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనుకూల రమేష్ మాట్లాడుతూ ఎంతో అందంగా తీర్చి దిద్దిన ముగ్గులు వలే ఈ సంవత్సరం మనందరి జీవితాలలో హరివిల్లులాగా అందంగా ఉండాలని, అలాగే కరోనా ఒమిక్రాన్ వైరస్ సోకకుండా మాస్కులు, శానిటైజర్లు వాడాలని దూరం పాటించాలని తెలియజే శారు. కాలనీలో ఏ సమస్య ఉన్నా పిలిస్తే చాలు వెంటనే వస్తానని రమేష్ తెలియజేశారు. గంటా విజేత మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు నింపాలన్నారు. పోతుల గంగాధరం మాట్లాడుతూ ఈ సంక్రాంతి మనందరిలో నూతనొత్తేజం నింపాలని ఆ భగవంతుడిని కోరుతున్నానన్నారు. ముగ్గులు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతు లు, అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సొలేషన్ బహుమతులు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, కృష్ణవేణి, రాజు, అడబాల మణికంఠ, తమరపల్లి బాల సాయి, నెయ్యాల శివకృష్ణ, ఆవాల వెంకట సాయి, రాము, మోహన్, శ్రీను, శ్యామ్, ముగ్గిన శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాడ గ్రామంలో నూతన జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**పిఠాపురం, (జనస్వరం) :** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి శేషు కుమారి జనసేన పార్టీ నూతన కార్యాలయం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. జనసేన పార్టీ తరపున సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఆడపడుచులు వీరమహిళతో రంగుల ముగ్గుల పోటీల కార్యక్రమానికి మాకినీడి శేషుకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల అధ్యక్షులు అమరది వల్లి రామకృష్ణ, మొగిలి శ్రీనివాస్, కొప్పన రమేష్, ఇంటి వీర బాబు, రావుల వీరభద్రరావు, శాఖ సురేష్, వెలుగుల లక్ష్మణ్, సకినాల త్రిమూర్తులు, సకినాల రాంబాబు, మొగిలి అర్జునరావు, సకినాల అప్పన్న, ఎండపల్లి కన్నారావు, బొమ్మిడి రమేష్, శాఖ సురేష్, తోట ఏసయ్య, తోట దొంగోడు, తోట శ్రీను, తోట బాబ్జి, గొల్లపల్లి శ్రీనివాస్ వినుకొండ అమ్మాజీ, వాకపల్లి సూర్యప్రకాష్, అడప శివరామకృష్ణ, గంజి గోవింద రాజు, రామిశెట్టి సూరిబాబు, మేళం బాబి, యండపు శ్రీనివాస్, సి.హెచ్ శిరీష, సి.హెచ్ నవీన్, జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు



# సోమశిల జలాశయాన్ని పరిశీలించిన జనసేన నాయకులు



**ఆత్మకూరు (జనస్వరం) :** నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ స్థానిక జనసైనికులతో కలిసి వరదల కారణంగా దెబ్బతిన్న సోమశిల జలాశయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ 2020 – 21 సంవత్సరాల్లో వచ్చిన వరదల కారణంగా సోమశిల జలాశయం ముందుభాగం తీవ్రంగా దెబ్బతిని 40 అడుగుల గోతులు పడ్డాయని తెలిపారు. డ్యాం సేఫ్టీ రివ్యూ కమిటీ ఈ గుంటలు పరిశీలించి, ఇవి డ్యాం భద్రతకు ఎంతో ప్రమాదమని, 2020వ సంవత్సరంలోనే నివేదిక ఇచ్చినప్పటికీ, రెండు సంవత్సరాలుగా సోమశిల జలాశయ భద్రతను, పెన్నా నది పరివాహక ప్రాంత ప్రజల ప్రాణాలను గాలికి వదిలి నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తూ ఉండటం, ప్రజల ధన, మాన, ప్రాణాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ఈ నిర్లక్ష్యమే గత సంవత్సరం వరదల కారణంగా కడప జిల్లాలో ప్రజలపాలిట ఆధునిక దేవాలయం అయిన, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకొని పోవడమే కాకుండా, అపార ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన సంగతి మనకందరికీ తెలిసిందే. ఇంత జరిగినప్పటికీ, సోమశిల జలాశయం భద్రత పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పెన్నా నది పరివాహక ప్రాంత ప్రజలకు, దిన దిన గండం నూరేళ్ళు ఆయుష్షుగా తయారైంది. ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా, సోమశిల జలాశయం భద్రత పట్ల శ్రద్ధ వహించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి తన పోరాటాన్ని కొనసాగిస్తుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### జనసేన నాయకులు రాహుల్ సాగర్



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** నియోజకవర్గం లోని గువ్వల దొడ్డి గ్రామ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ మండల అధికార ప్రతి నిధి రాహుల్ సాగర్ డిమాండ్ చేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ సాగర్, మాట్లాడుతూ 2011 నుంచి న్యాయం కోసం ఎదురు చూస్తున్న గువ్వల దొడ్డి, గ్రామ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని 115 ఎకరాల భూమిని త్యాగం చేసినా కూడా పరిహారం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితిలో రైతులు ఉండడం చాలా బాధాకరమైన విషయమన్నారు. కాయకష్టం చేసుకొని బ్రతికే రైతులు ఇటు భూములు లేక డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికా రులు హామీలు ఇవ్వడం కాదు హామీలు నెరవేరే విధంగా చర్యలు తీసు కోవాలని లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాడడానికి జనసేన పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

### రోళ్ళ మండలంలో

## జనసైనికుల ఆత్మీయ సమావేశం

**అనంతపురం, (జనస్వరం) :** రోళ్ళ మండలం, రత్నగిరి గ్రామంలో జనసేన పార్టీని గ్రామ పంచాయతీ స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు జనసైనికుల అందరూ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు అంకె ఈశ్వర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జనసేన పార్టీ బలోపేతం కోసం మండల జనసైనికులు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. త్వరలోనే మండల, గ్రామ స్థాయి కమిటీలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జనసైనికులకు లీగల్ సమస్యలు ఏమైనా వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటామన్నారు. రోళ్ళ మండల జనసేన పార్టీ అధ్యక్షులు టి.రంగస్వామి మాట్లాడుతూ మండలంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని, జనసేన పార్టీ భరోసాగా ఉంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రత్నగిరి గోపి, నగేష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.



### జగ్గయ్యపేట నియోజకవర్గ

## జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**జగ్గయ్యపేట, (జనస్వరం) :** కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజక వర్గంలోని పెనుగంచిప్రోలు ఉన్నటువంటి గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారిని జనసేన కృష్ణా జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ దర్శించుకున్నారు. అనంతరం పెనుగంచిప్రోలు లోని కెవిఆర్ గార్డెన్స్ లో జనసేన నియోజవర్గ ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిన మురళి కృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు తునికిపాటి శివ, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు తులసి బ్రహ్మం వత్సవాయి మండల అధ్యక్షుడు రేగళ్ల వెంకటరామయ్య, మాట్లాడుతూ జగ్గయ్యపేటలో అసలైన రాజకీయం ఇప్పుడు మొదలవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

### పలమనేరు - కైగల్ గ్రామంలో100 గృహాలపై

## జనసేన జెండా ఆవిష్కరణ



**పలమనేరు (జనస్వరం) :** బైరెడ్డి పల్లి మండలం, కైగల్ గ్రామంలో జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ సూచన మేరకు పసుపులేటి దిలీప్, కైగల్ కుమార్ అధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం 100 గృహాలపైన జెండాలను ఎగురవేశారు. వైసీపీ, టీడీపీల నుండి పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరారు. జనసేన నాయకులు మాట్లాడుతూ రాయలసీమలో ఇపుడిపుడే జనసేనపార్టీ బలోపేతం అవుతోందని, ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అధికారం ఇచ్చినా నిలబెట్టుకోలేని టీడీపీని ప్రజలు విస్మరించారు. మార్పు కోసం జనసేనపార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల అధ్యక్షులు చైతన్య, దినేష్, రాజు, కృష్ణ, బాబు, కైగల గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# నాలోస్వరం

## రివర్స్ పాలన - రివర్స్ పీఆర్సీ

అధికారంలోకి రాగానే ఉద్యోగులు కోరుకున్న 27 శాతం ఐఆర్ ఇస్తాం. అంతే కాదు సకాలంలో పీఆర్సీ అమలు పరుస్తాం. సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తాం. ఇది 2019 ఎన్నికల నేపథ్యంలో వైసీపీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ. అధికారంలోకి వచ్చిన తర్వాత 27 శాతం ఐఆర్ కన్నా తక్కువ ఉన్న ఫిట్మెంట్ ను ప్రకటించి 13 లక్షల మంది ఉద్యోగులను నట్టేట ముంచారు సీఎం జగన్ రెడ్డి.. కొత్త పీఆర్సీలో ఐఆర్ కన్నా 4 శాతం కోత పెట్టారు ఇప్పుడు అమలవుతున్న హెచ్ఆర్ఏలో 50శాతం కోత విధించారు. సీసీఏ కూడా రద్దు చేశారు. క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ను 70 ఏళ్ల నుంచి 80 ఏళ్లకు పెంచారు. పీఆర్సీని ఐదేళ్ల నుంచి పదేళ్లకు పెంచడంతో జగన్ రెడ్డి రివర్స్ పాలనలో ప్రతి ఉద్యోగి జీతం 15 శాతం నుంచి 20 శాతం (6,000 – 7,000) తగ్గ నుంది. దేశ చరిత్రలో 7 డీఏలను పెండింగ్ పెట్టిన ఏకైక ప్రభు త్వం జగన్ రెడ్డిదే. లక్షలకు లక్షలు జీతాలు ఇస్తూ సలహాదా రులను నియమించుకున్న జగన్ రెడ్డి ప్రభుత్వం అశుతోష్ మిశ్రా కమిటీ సిఫార్సు చేసిన అంశాలను బహిర్గతం చేయకుండా కరోనాతో ఆదాయం తగ్గిందని అసత్య వాదనతో ఉద్యోగ స్తులను జగన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుంది. పాఠశాలలో పాఠాలు చెప్పాల్సిన గురువులను నడిరోడ్డు మీద న్యాయం కోసం పోరాటాలు చేసే దుస్థితికి తీసుకొచ్చిన ఘనత ఏపీ ప్రభుత్వానిదే..

ఉద్యోగస్తుల పదవీ విరమణ వయసు 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచడంతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు పోసినట్లు అయ్యింది. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్న ఉద్యోగ నోటిఫికేషన్లను ఇవ్వకపోవడంతో ఈ సంవత్సరం అయిన భారీ పోస్టులతో నోటిఫికేషన్లు వస్తాయన్న ఆశతో కోచింగ్ సెంటర్లలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎంతోమంది నిరుద్యోగుల పాలిట ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం శాపంగా మారింది.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పాలనా యంత్రాంగంలో కీలక సేవలు అందించే ఉద్యోగులపై ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన వైఖరి మార్చు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్రజాస్వామికంగా అర్ధ రాత్రి విడుదల చేసిన జీవోలు ఉద్యోగుల సంక్షేమానికి తూట్లు పొడిచే విధంగా ఉండటంతో అశాస్త్రీయంగా ఉన్న పీఆర్సీ జీవోలను వెనక్కి తీసుకోవాలని అటు ఉద్యోగులు ఉపాధ్యా యులు నిరసన బాట పట్టారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వాన్ని నడపడం అసాధ్యం అనే విషయాన్ని ప్రభుత్వం మర్చిపోయి ఉద్యోగుల అవసరాలను డిమాండ్లను పరిష్కరించాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా నేను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్నట్లు నిరంకుశత్వంగా ఒంటెద్దు పోకడలను అవలంభిస్తోంది. ఇటీవల ప్రకటించిన పీఆర్సీ ప్రకారమే వేతనా లను చెల్లించేలా అన్ని ట్రెజరీ ఆఫీసులకు ప్రభుత్వం ఉత్తర్వు లను పంపించింది. సవరించిన పే స్కేల్స్ ఆధారంగానే జీతాల్లో మార్పులను చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ఉద్యోగుల పీఆర్సీ పోరు తీవ్రమవుతోంది. పీఆర్సీ ఫిట్ మెంట్ ను 23 శాతానికి పరిమితం చేయడంపై ఇప్పటివరకూ అసంతృప్తిగా ఉన్న ఉద్యోగులు.. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవోలపై మరింత మండిపడుతున్నారు. ముఖ్యంగా ఐఆర్ కంటే తక్కువగా పీఆర్సీ ఫిట్ మెంట్ ప్రకటించడం, హెచ్ఆర్ఏలో కోతలు విధించడం, ఇకపై రాష్ట్రస్థాయిలో పీఆర్సీ ఉండబోవని ప్రభుత్వం చేసిన ప్రకటనతో వారు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం మాత్రం దిగి రావడం లేదు శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో నూతన పీఆర్సీ విధానాన్ని ఆమోదించి ఉద్యోగస్తులను సర్ది చెప్పడానికి అంటూ ఒక కమిటీని చేస్తున్నామంటూ మరికొంత కాలం కాలయాపన చేయడానికి ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తు ంది. ఏదేమైనా సీపీఎస్, పీఆర్సీ, ఐఆర్ విషయాల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదు.

– టీమ్ నాలోస్వరం

## జనసేన పార్టీలోకి చేరికలు



**ఆముదాలవలస (జనస్వరం) :** పొందూరు మండల పరిధిలోని నంది వాడ పంచాయతీకి చెందిన 25 మంది యువకులు ఆముదాల వలసలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనలో చేరారు. ఆమ దాలవలస నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. వీరిలో పిసిని సతీష్, పిసిని అప్పలనాయుడు, పొగిరి ప్రవీణ్, పిసిని షణ్ముఖ సాయి, ముల్లు శ్రీను, గేదెల తిరుమలరావు, కోండ్రు సురేష్, మజ్జి కార్తీక్, మజ్జి మదు, మజ్జి సీతన్నాయుడు, మజ్జి సాయి, మజ్జి మహేంద్ర, ఇప్పలి రమేష్, బొడ్డా డ రాజశేఖర్ ఉన్నారు.ప వన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై వీర ంతా పార్టీలో చేరినట్లు వెల్లడించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాపాక జనసేన నాయకులు రమణ, రెడ్డి పేట జన సేన నాయకులు సంతోష్ పాల్గొన్నారు.

## స్వంత నిధులతో రోడ్లు వేయించిన జనసైనికులు



**దెందులూరు (జనస్వరం) :** నియోజకవర్గంలోని పెదవేగి మండలం, విజయరాయి గ్రామంలో కొన్ని ఏళ్లుగా రోడ్డు గుంతలమయంగా ఉంది. స్థానిక జనసైనికులు ప్రభుత్వ అధికారులకు చాలా సార్లు రోడ్డు వేయమని మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయి ంది. స్థానిక వైసీపీ నాయకులను కలిసి పరిస్థితి వివరించినా ఫలితం లేకుండా పోయింది. నిరాశ చెందిన జనసైనికులు తామే రోడ్డు గుం తలు పూడ్చాలని నిర్ణయించుకున్నారు. పండుగ వాళ్ళు చేసుకుంటే పని మనం చేద్దామనే నినాదంతో ముందుకు సాగారు. జనసైనికులు మాట్లాడుతూ గెలిస్తే న్యాయం చేస్తాం, ఓడిపోతే సాయం చేస్తామని చెప్పిన జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేశామని తెలిపారు. గ్రామస్తులకు ఎవరికి ఏం సమస్య వచ్చినా జనసేన పార్టీ, జనసైనికులు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనిమిజ్జి అక్కి నాయుడు, పెనిమిజ్జి చిన్నమ్మ, ఇం టురి క్రిష్ణ, జల్లి కళ్యాణ్, గరికే సతీశ్, రామరావు పందిరి, సాయి తేజ, విభూది కొండ, గంగిరెడ్ల అంజనేయులు, పెద్దిరాజు బమ్మిడి, మీసాల పైడి రాజు, మొగిధి శేకర్, బొబ్బది రమేష్, సుంకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో జల్లికట్టు సంబరాలు



**చంద్రగిరి (జనస్వరం) :** నియోజకవర్గంలోని, రంగం పేటలో కనుమ పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం జల్లికట్టు జరుగుతుంది. ఈ సంవత్సరం వేలాదిమంది వీక్షించడానికి విచ్చేసారు. జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ సూచనల మేరకు చంద్రగిరి మండల అధ్యక్షులు రావి కిషోర్, రంగంపేట నాయకుల నేతృత్వంలో, చిత్తూరు జిల్లా కార్యదర్శి దేవర మనోహర చేతులు మీదుగా 1200 మందికి భోజనము పాకెట్లు, మజ్జిక, నీళ్ళ పాకెట్లు అందచేశారు. జనసేన నాయకులు మాట్లా దుతూ ఎంతో అందంగా తీర్చి దిద్దిన ముగ్గులు వలే ఈ సంవత్సరం మనందరి జీవితాలలో హరివిల్లులాగా అందంగా ఉండాలని, అలాగే కరోనా ఒమిక్రాన్ వైరస్ సోకకుండా మాస్కులు, శానిటైజర్లు వాడా లని దూరం పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు కంచి శ్యామల, అజయ్ ప్రసన్న, వేణు, కరుణాకర్, నాగార్జున, అమర్, బాల మురళి, ధరణి, కిరణ్, గజేంద్ర, రాకేష్, సాయిరాం లక్ష్మన్, ఢిల్లీ, దిలీప్ రాయల్, రాంబాబు, జాని పాల్గొని జయప్రదం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి

- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడవద్దు
- పదవి విరమణ వయస్సు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి
- జనసేన జిల్లా నాయకులు పవన్ కుమార్



**కర్నూలు (జనస్వరం) :** పదవి విరమణ వయస్సు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని జనసేన జిల్లా నాయకులు పవన్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న జనసేన కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడకుండా, వైసీపీ పాద యాత్రలో చెప్పిన విధంగా ప్రతి జనవరికి అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీ ఉద్యోగాల కోసం జాబు క్యాలెండర్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు అడగని పదవి విరమణ వయస్సు రెండు సంవత్సరాలు పెంచి నిరుద్యోగులను మరో సారి మోసం చేస్తున్నారని, తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వేల రూపాయలు ఖర్చు పెట్టి ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో ఎన్నో ఏళ్లుగా నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం తీసుకున్న వయస్సు పెంపు నిర్ణయంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతను కలుపుకొని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన కోవూరు నియోజకవర్గం జనసేన నాయకులు

**నెల్లూరు (జనస్వరం) :** సంక్రాంతికి రైతులకు అండగా ఉండాలని జన సేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు అదేవిధంగా నెల్లూరు జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి నాయకత్వంలో కోవూరు నియోజకవర్గం జనసేన నాయకులు నీట మునిగిన పంటలను పరిశీలించారు. గౌరీపురం గ్రామంలో అకాల వర్షాలకు నీట మునిగిన వేరుశనగ పంట పొలాలను పరిశీలించి, పంట వేసిన రైతులను కలుసు కుని జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేవిధంగా పోరాటం చేసి రైతులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు మండలం జనసేనపార్టీ అధ్యక్షులు కమతం శ్రీనాథ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, కోవూరు మండలం జనసేనపార్టీ అధ్యక్షులు షేక్ అల్తాఫ్, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, సాయి కృష్ణ, కడియాల రాము, శివ కుమార్, రాజా, శ్రీకాంత్, రైతులు, జనసైనికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పాలకొండ నియోజకవర్గంలో జనసేనలోకి భారీ చేరికలు



**పాలకొండ, (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో పాలకొండ మండలంలో భాసూరు, రాజాపేట, కోటిపల్లి, లక్ష్మపురం గ్రామాల్లో 150 కుటుంబాలు ఒకేసారి పార్టీ చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ మాట్లా డుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతలు నచ్చి జనసేన పార్టీ లోకి చేరడం మంచి శుభపరిణామన్నారు. వైసీపీ ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఆశ యాలు, సిద్ధాంతలును ప్రజల్లోకి తీసుకెళ్లి పవన్ కళ్యాణ్‌ని ముఖ్య మంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## ఊరికి ఉత్తరాన ఎంత కాలం అగచాట్లు, సురేంద్ర నగరం వాసుల పరిస్థితి అగమ్య గోచరం

**చిత్తూరు (జనస్వరం) :** కార్వేటినగరం మండలం, సురేంద్ర నగర్ గ్రామపంచాయతీ సురేంద్ర నగరం హెచ్ డబ్ల్యు, ఎ.ఎ. డబ్ల్యు గ్రామస్తులు తాగునీటి కోసం అగచాట్లు పడుతున్న వైనం చాలా దారుణమని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం నుండి తాగునీరు మోటారు ఆన్ చేయడానికి చాలా దూరం వెళ్లి వంతులవారీగా గ్రామస్తులు ఇబ్బందులు వర్ణనాతీతమని తెలిపారు. ఊరికి ఉత్తరాన ఎంతకాలం ఈ అగచాట్లు, అసలే నీళ్లు, ఆపై కరెంట్ పాస్ అయితే ఆ గ్రామస్తులు పరిస్థితి అధోగతి పాలు కాకతప్పదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లలో నడుచుకుంటూ వెళ్లి మోటారు ఆన్ చేసి రావడం, 35 సంవత్సరాలుగా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ప్రమాదవశాత్తు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహి



స్తారని హెచ్చరించారు. సురేంద్ర నగరం గ్రామ ప్రజల అవస్థలు చాలా బాధాకరం, దయనీయమైనది. కొన్నిసార్లు వర్షాభావం వల్ల పైపుల గుండా మంచి నీళ్లు రాక బురద నీరు వస్తూ ఉండటం గమనార్హం. అనారోగ్యకర నీటిని సేవించడం ఆరోగ్యానికి హానికరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరికి దూరంగా చెరువులో అమర్చిన స్టార్టర్ ను గ్రామం దగ్గర్లో ఏర్పాటు చేస్తే ఆటు దూరం తగ్గిపోయి ఇటు గ్రామస్తులకి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. చెరువులో ఉన్న బోరు నీటి ద్వారా గ్రామస్తులు ఆధారపడకుండా శాశ్వతంగా మరొక కొత్త బోరు నిర్మాణం చేపట్టాలి. అధికారులు, అధికార పార్టీ నాయకులు జనవరి 25వ తేదీ లోపు ఈ సమస్యను పరిష్కరించక పోతే 26వ తేదీ గణతంత్ర దినోత్సవం రోజున మండల ప్రజా పరిషత్ ఆఫీసు జనసేన పార్టీ తరఫున నిరసన దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల సంయుక్త కార్యదర్శి సాయి కుమార్, జనసైనికులు శ్రీనివాసులు, పవన్ కుమార్, బాలాజీ, చరణ్ కుమార్, గణేష్, తరుణ్ పాల్గొన్నారు.

# చదువు చెప్పే గురువులను పోలీస్ స్టేషన్లో బంధిస్తారా?

- చదువు చెప్పే గురువులను పోలీస్ స్టేషన్లో బంధిస్తారా?
- ప్రభుత్వ ఉద్యోగాల జీతభత్యాలు ఎక్కడైనా పెరుగుతాయే కాని తగ్గవు కాని వైసీపీ పాలకులు తగ్గించారు.!
- రైల్వేకోడూరు జనసేన నాయకులు మర్రి రెడ్డిప్రసాద్



**రైల్వేకోడూరు, (జనస్వరం) :** ఉద్యోగులు సమైక్యంగా బలంగా పోరాడాలి. పే రివిజన్ కమిషన్ అనే పేరును కాస్తా పే రివర్స్ కమిషన్ గా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని జనసేన నాయకులు మర్రి రెడ్డి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసుల జీతాలను తగ్గించే విధంగా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలి. జీతభత్యాల్లో కోతలు విధించడాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న పోరాటాన్ని అణచివేసే విధంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించడాన్ని జనసేనపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిరసన తెలియజేయడం అనేది ప్రజాస్వామ్యంలో ఒక భాగం. ప్రజాస్వామ్యానికి అర్థం తెలియని పాలకులు గద్దె మీద ఉండటం మన దురదృష్టం. మనకు విద్యాబుద్ధులు నేర్పే గురువులను పూజించుకోవడం భారతీయ సంస్కృతి. వైసీపీ పాలనలో చదువు చెబుతున్న ఉపాధ్యాయులను పోలీస్ స్టేషన్లో బంధించడం అప్రజాస్వామికం. నిన్నటి నుంచే ప్రతి ఉపాధ్యాయుడికీ పోలీసులు నోటీసులు ఇవ్వడం, గృహ నిర్బంధాలు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోందనే విషయం అర్థం అవుతోంది. వైసీపీ పాలకులు ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి ఎన్ని అడ్డదారులను ఎంచుకొంటున్నారో... అన్నీ ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులపై ఉపయోగిస్తున్నారు. చర్చల పేరుతో ఉద్యోగ సంఘాల నాయకులను మభ్యపెట్టారు. ! ప్రభుత్వం చేసిన మోసాన్ని ఉద్యోగులు ఇప్పటికే గ్రహించారు. అన్ని సంఘాల వాళ్ళు ఒక తాటి మీదకు వచ్చిన సమైక్యంగా ఉండాలి. బలమైన పోరాటం ద్వారా ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాల్సిన బాధ్యతను ఇప్పుడు ప్రతి ఉద్యోగి తీసుకోవాలన్నారు. పోలీసులకు ఒక విన్నపం. మనందరికీ, మన పిల్లలకు చదు వు చెప్పే గౌరవ స్థానంలో ఉపాధ్యాయులు ఉన్నారు. వాళ్ళు చేసే పోరాటం తమ కోసం మాత్రమే కాదు. మీ పోలీసుల కోసం కూడా..! కాబట్టి వారిని కేసుల పేరుతో, అరెస్టుల పేరుతో వేధించవద్దు, ఉపాధ్యాయులను గౌరవంగా చూడండి. పాలకపక్షం నుంచి ఎన్ని ఒత్తిళ్ళు వచ్చినా పోలీసు ఉన్నతాధికారులు ప్రజాస్వామ్య విధానాలను.. గురువును పూజించే సంస్కృతిని దృష్టిలో ఉంచుకోవాలని జనసేన పార్టీ తరుపున కోరుతున్నామన్నారు.

## వైసీపీ నుండి జనసేనపార్టీలోకి చేరికలు




**పాయకరావుపేట, (జనస్వరం) :** నియోజకవర్గంలో అధికార పార్టీ అయిన వైసీపీ ఆంధ్ర రాష్ట్రంలో ప్రతీ సామాన్యుడిని చాలా ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇది తప్పు అని ప్రశ్నిస్తే రౌడీయిజం చేస్తున్నారు. ఇలాంటి అవమానకర పరిస్థితులు తట్టుకోలేక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి అన్యాయాన్ని ఎదిరించాలన్న దృఢ సంకల్పంతో 25 సంవత్సరాల అపార రాజకీయ అనుభవం కలిగిన కోడా సత్తిబాబు గారు నక్కపల్లి మండలం, దొండవాక గ్రామస్థులు జనసేన పార్టీలోకి రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా శివదత్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేనపార్టీలోకి చేరారు. క్షేత్ర స్థాయిలో జనసేనపార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండలం జనసేన పార్టీ నాయకులు గోవిందు, వరహాల బాబు, అప్పలరాజు, గణేష్, శివాజీ, మహేష్, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం - మడకశిర మండలంలో జనసేన పార్టీలోకి చేరికలు

**అనంతపురం (జనస్వరం) :** మడకశిర పట్టణంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చిన చందకచర్ల గ్రామ యువకులను మండల అధ్యక్షుడు శివాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివాజీ మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## చెరువుకు ఇనుప కంచె వేయించండి



**ఉరవకొండ, (జనస్వరం) :** అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలో చాబాల వెళ్లే రోడ్ పక్కన ఉన్నటువంటి చెరువుకు ఇనుప కంచె ఏర్పాటు చేయాలని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉరవకొండ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యలయంలో సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్య పైన సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వీలైనంత తొందరగా స్పందించి ఈ సమస్యకి పరిష్కారం చేయవలసిందిగా ఉరవకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్.. ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ విడపనకల్లు మండలం అధ్యక్షుడు గోపాల్ వజ్రకరూరు మండల్ అధ్యక్షులు గోపాల్, జనసైనికులు రాజేష్, దేవేంద్ర, సూర్యనారాయణ, మల్లేష్ గౌడ్, తిలక్, వన్నూర్ వలి, సురేష్, మారెప్ప, హరి, హరికృష్ణ, నెట్టికల్లు, ప్రశాంత్, శ్రీధరగట్ట వన్నూర్, బోయ తిప్పన, నాగిరెడ్డి, చందు రాయల్, మంగలి వెంకీ, లత్తవరం బోగేష్, కమలపాడు రవి, ఉరవకొండ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ నియోజకవర్గంలో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



**పాలకొండ, (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ వీరఘట్టం మండలం స్థాయి కార్యకర్తల సమావేశం పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 42 గ్రామ పంచాయతీల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో విస్తృత స్థాయి జనసేన పార్టీ పర్యటనలు చేపట్టాలని, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ సమస్యల మీద నేను స్పందిస్తూనే ఉంటానని, అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నారై త్రిశూల్ టీం సభ్యులు వందాన వినయ్ కుమార్ పాల్గొన్నారు. పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ మేనిఫెస్టోను, గుర్తును సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల జనసైనికులు వజ్రగడ రవికుమార్, మత్స పుండరీకం, గర్భాపు నరేంద్ర, కేవీఆర్ నాయుడు, గోపాలకృష్ణ, గోవిందరావు, భూషణ్, తదితర జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా బ్రదర్స్ సేవాసమితి ఆధ్వర్యంలో అనాధ శవానికి అంత్యక్రియలు

**నెల్లూరు (జనస్వరం) :** గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయి రామ్ చారిటీస్ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న గోపాల్ అనే వ్యక్తి మృతి చెందడంతో అతనికి సంబంధించిన వారు ఎవరు లేకపోవడంతో మెగా బ్రదర్స్ సేవాసమితి ఆధ్వర్యంలో మరణించిన గోపాల్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని ఆశ్రమ నిర్వాహకురాలు కళ్యాణి తెలిపారు. గోపాల్ మృతి చెందిన సమాచారాన్ని స్థానిక పోలీసు అధికారులకు మెగాబ్రదర్ సేవా సమితి సభ్యులు తెలియజేసి వారి అనుమతితో అంత్యక్రియలు కార్యక్రమం పూర్తి చేశారు. గత నెల 22వ తేదీన గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో గోపాల్ అనే వ్యక్తి ఒంటరిగా ఉండడాన్ని గుర్తించిన మెగా బ్రదర్స్ సేవాసమితి సభ్యులు స్థానిక పోలీసుల సహకారంతో గోపాల్‌ను పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ ఆశ్రమంలో చేర్పించారు. గోపాల్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆశ్రమ నిర్వాహకులు మెగా బ్రదర్స్ సేవా సమితి సభ్యులకు సమాచారం అందించారు. మెగా బ్రదర్స్ సేవా సమితి సభ్యులు ఆశ్రమానికి చేరుకుని గోపాల్ మృతదేహాన్ని అంత్యక్రియలు నిర్వహించారు. మృతిచెందిన గోపాల్ వివరాలు తెలుసుకునేందుకు మెగా బ్రదర్స్ సేవాసమితి అనేక విధాల ప్రయత్నించింది మీడియా ద్వారా కూడా ప్రయత్నం చేయగా గోపాల్‌కు చెందిన వారు ఎవరు రాకపోవడంతో అనాధగా గుర్తించి మెగా బ్రదర్స్ సేవా సమితి ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ మరియు మెగా బ్రదర్స్ సేవా సమితి సభ్యులు సూర్య, మోహన్ పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వ కిట్లును పంపిణీ



**ఆముదాలవలస, (జనస్వరం) :** నియోజకవర్గంలోని హనుమయ్యపేట గ్రామంలో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో క్రియాశీలక సభ్యత్వం చేయించుకున్న జనసైనికులకు కొత్తకోట. నాగే ంద్ర, కోరుకొండా. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కిట్ల ను అందించారు. సభ్యత్వ నమోదు కిట్లలో 5 లక్షల ఇన్సూరెన్స్ బాండ్లుతో పాటు పార్టీ గుర్తింపు కార్డ్, జనసేన పార్టీ సిద్ధాంతాలతో కూడిన బుక్‌లు ఉంటాయని, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం క్రియాశీలక సభ్యత్వం తీసుకొన్న ప్రతి జనసైనికుడు కృషి చేయాలని జనసేన నాయకులు తెలిపారు. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతలతో కూడిన క్యాలండర్లు యువతకు, పెద్దలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంపిలి.విక్రమ్, కొల్ల.జైరామ్, హేమంత్, హనుమయ్యపేట కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాల నాయకులను అరెస్టు చేయడం దారుణం

**- ఐఆర్ కంటే తక్కువ ఫిట్మెంట్ ఇవ్వడం శోచనీయం.**

**- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పై అణిచివేత ధోరణి అమలు చేస్తున్న ప్రభుత్వానికి తగిన శాస్తి జరుగుతుంది.**

**- జనసేన చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య**



**చిత్తూరు, (జనస్వరం) :** ఫ్యాప్టో నేతల పిలుపు మేరకు జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ల ముట్టడి కోసం బయలుదేరుతున్న చిత్తూరు జిల్లా ఎస్టియు జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డిని పీలేరు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య మాట్లాడుతూ 2019 ఎన్నికలకు పూర్వం ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత సీఎం జగన్ 2004 అనంతరం ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని ఇచ్చిన హామీ ఇప్పటి వరకు అమలు పరచకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గతంలో ఇస్తున్నటువంటి 27 శాతం ఐఆర్ కంటే తక్కువగా పిఆర్సి 23 శాతం ఫిట్మెంట్‌తో ప్రకటించడంతో పెండింగ్లో ఉన్న ఐదు డీఏలను ఒకే సారి ప్రభుత్వం ప్రకటించి ఉద్యోగులను మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వాలు అమలు పరిచిన ఐ ఆర్ కంటే ఎక్కువ శాతం పిఆర్సి ఫిట్మెంట్ ఇవ్వడంతో ఉద్యోగుల జీత భత్యాలు పెరిగేవి అన్నారు. ఇందుకు విరుద్ధంగా ప్రస్తుత జగన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రభుత్వ ఉద్యోగులు తమ జీతాల్లో పెరగడం కంటే గతం కంటే తగ్గిపోతున్నాయన్నారు. గతంలో ఇస్తున్న హెచ్ఆర్ఎను సైతం తగ్గించడం ద్వారా ఉద్యోగుల మూల వేతనంలో కోత పడుతోందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సి తమకు సమ్మతం కాదని ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి నోటీసు అందజేస్తే అందుకూ ప్రభుత్వం సహకరించక రాత్రికి రాత్రే పిఆర్సి పట్ల చీకటి జీఓలను ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులపై అణచివేత చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వం పీఆర్సీపై పునరాలోచించాలని లేని పక్షంలో ప్రభుత్వ ఉద్యోగులకు అండగా జనసేన పార్టీ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## స్మశానవాటికకు భూమిని కేటాయించండి

**- వినతిపత్రం ఇచ్చిన చంద్రగిరి జనసేన నాయకులు**



**చంద్రగిరి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ సూచనలు మేరకు చంద్రగిరి నాయకులు దేవర మనోహర నేతృత్వంలో రామచంద్రపురం మండలంలోని, కమ్మ కంద్రిగ పంచాయతీలోని, గెరికచేను పల్లె (హరిజనవాడ)లో దాదాపు 30 ఏళ్లుగా వారికి స్మశాన భూమి లేకుండా ఇబ్బంది పడుతున్నారు. గ్రామవాసులకు సరైన స్మశాన భూమి లేనందున చివరాకరి క్షణాల్లో చేయవలసిన కార్యక్రమాలు జరుపుటకు గ్రామస్తులు ఇబ్బందికి గుంవుతున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నా ఈ సమస్యకి పరిష్కార దిశగా ఏ ఒక్క ప్రభుత్వం అడుగులు వేయడం లేదు. ఊరు నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో ఒక కాలువ ఉంది, ఆ కాలువ పక్కన కొంత భూమి ఉంది, ఆ భూమిని ముందు ఉన్న టీడీపీ ప్రభుత్వం గాని, ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం గాని, ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇవ్వలేదు. ఈ సమస్యపై దృష్టి సారించి తక్షణమే గెరికచేను గ్రామస్థులకు సర్వే చేసి అవసరమైనటువంటి భూమిని సమాకూర్చే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, రామచంద్రాపురం మండల అధ్యక్షులు సంజీవి హరి, కిరణ్, డిల్లీ, రెడ్డప్ప, కేతన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలి

**జనసేన నాయకులు క్రాంతి కుమార్**



**చెన్నేకొత్తపల్లి, (జనస్వరం) :** ఏపీలో కరోనా కేసులు రోజురోజుకు పెరిగిపోతుండటంతో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని చెన్నేకొత్తపల్లి జనసేన మండల కన్వీనర్ ఇటీకోటి క్రాంతి కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా ఉధృతిని తగ్గించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల బంద్ చేయించాలని కోరారు. ప్రజలు తప్పనిసరిగా మాస్కు ధరించాలని, శానిటైజర్ తో చేతులను తరచూ శుభ్రం చేసుకోవాలని కరోన నిబంధనలను తప్పక పాటించాలని, ఆరోగ్యాలను కాపాడుకోవాలని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలం నాయకులు బోయ హరి, షేకదాదాపీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక కార్యకర్తకు ఇన్సూరెన్స్ చెక్కును అందజేత

**పిఠాపురం, (జనస్వరం) :** పిఠాపురం రూరల్ మండలం, కందరాడ గ్రామానికి చెందిన జనసేన వీరమహిళ పిల్లా రమ్యజ్యోతి కొంతకాలం క్రితం బైక్ యాక్సిడెంట్ కి గురైన సంగతి అందరికి తెలిసిన సంగతే. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన క్రియాశీలక సభ్యత్వానికి సంబంధించిన "ఇన్సూరెన్స్" (రూ.18, 798) చెక్కును విడుదల చేశారు. ఈ చెక్కును పిఠాపురం జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి చేతుల మీదుగా రమ్యజ్యోతికి కందరాడ జనసేన పార్టీ ఎంపీటీసీ పిల్లా సునీత (దినేష్)కి అందజేశారు. పిఠాపురం నియోజకవర్గ, మండల అధ్యక్షులు పట్టా శివ, అమరాది వల్లీ రామకృష్ణ, అడపా శివరామకృష్ణ, గోపు సురేష్, కొండపల్లి శివ, పుణ్యమూర్తుల సూర్యనారాయణమూర్తి, యాండ్రపు శ్రీనివాస్, కందా సోమరాజు, పిల్లా శివ, దొడ్డి దుర్గాప్రసాద్, మేళం బాబి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**అనంతపురం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు టి.సి వరుణ్**

**అనంతపురం, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీసీ వరుణ్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ఆశుతోష్ మిశ్రా శేరివిజన్ కమీషన్ రిపోర్టును బహిర్గతం చేయకుండా సెక్రటరీ చీఫ్ సెక్రటరీ నేతృత్వంలోని కార్యదర్శుల కమిటీ నివేదిక ఆధారంగా చేసిన పీఆర్సీ సంబంధిత ప్రకటనను ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఏకతాటిపై వచ్చి తిరస్కరించారన్నారు. ఉద్యోగులకు జనసేన పార్టీ నుండి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. అలాగే 30 శాతం ఫిట్‌మెంట్‌తో 2019 జులై 1, ఆర్థిక ప్రయోజనాలతో పీఆర్సీ అమలు చేయాలని, ఇంటి అద్దె బిల్లులు, సిటీ కాంపెన్సేటరీ అలవెన్స్ ప్రస్తుతం అమలులో ఉన్న స్లాబులలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న 5 డీఏలను రిలీజ్ చేయాలని, పే రివిజన్ కమిషన్‌ను ఐదేళ్లకొకసారి నియమింపబడ్డ ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలని, కాంట్రాక్ట్ బిఅవుట్ ఔర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ల నుండి 62 ఏళ్ల పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## సయ్యద్ అస్లాం అనుమానాస్పద మృతిపై నిజానిజాలను బహిర్గతం చేయాలి




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మోహన్ రెడ్డిని కలిసి సయ్యద్ అస్లాం మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని అందుకని తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ జరిపి పోస్టుమార్టం నిర్వహించి నిజానిజాలను బహిర్గతం చేయాలని కోరారు. సయ్యద్ అస్లాం ఆరోగ్యపరంగా చాలా బాగున్నారని ముందు రోజు వరకు వారి వ్యాపార, వ్యక్తిగత వ్యవహారాలు స్వయంగా వారే చూసుకున్నారని, మంచి ఆరోగ్యంతో ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మరణించడంపై అనేక అనుమానాలను బంధువులు, మిత్రులు, స్థానిక ప్రజలు వ్యక్తపరుస్తున్నారని కావున పోలీసు వారు తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, లోతుగా దర్యాప్తు చేసి రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి సహకారంతో పోస్టుమార్టం నిర్వహించి నిజానిజాలు బహిర్గతం చేయాలని కోరారు. పోస్టుమార్టం నిర్వహించేందుకు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి కలెక్టర్ తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు రిజ్వాన్, సిపిఎం పార్టీ మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- ఉద్యోగులతో కలిసి ఉద్యమబాట పడతాం**

**- జనసేనపార్టీ శింగనమల నియోజకవర్గ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్**



**శింగనమల, (జనస్వరం) :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండే ఉద్యోగుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యోగులతో కలిసి జనసేన ఉద్యమ బాట పడుతుందని జనసేన పార్టీ శింగనమల నియోజకవర్గ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందని, ఇలాంటి తరుణంలో ప్రభుత్వ ఉద్యోగులు నిరసనలకు, ఆందోళనలకు దిగితే ఏపీ పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందన్నారు. ముఖ్యంగా అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎలాంటి భరోసా ఇవ్వకుండా ఈ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో సీఎం వైఎస్ జగన్ ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఇప్పటి వరకు ఉద్యోగులతో వైరం పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ ఎక్కువ కాలం సాగించలేదని, సీఎం ఒంటెద్దు పోకడను స్వస్తి పలికి ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను పరిష్కరించకపోతే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్ సారధ్యంలో వైసీపీ ప్రభుత్వం మెడలు వంచి అయినా సరే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జనసేన బాసటగా నిలుస్తుందని తెలిపారు.

# బూతు భాషను రాష్ట్ర అధికార భాషగా మార్చిన ఘనుడు మంత్రి కొడాలి నాని

- కోడలి నాని క్యాసినోవా నానిగా, గడ్డం నాని, గోవా నానిగా రూపాంతరం చెందారు
- దారుణంగా సంస్కృతి సంప్రదాయాలును పండగ ముసుగులో నాశనం చేస్తూ గుడారాలు ఏర్పాటు చేసి గుడిసేటి పనులు చేస్తున్న మంత్రి కొడాలి నాని పై అతని అనుచరులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలి
- విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలుగు భాషకు తెగులు పట్టించి బూతు భాషను రాష్ట్ర అధికార భాషగా మార్చిన ఘనుడు మంత్రి కొడాలి నాని అని అన్నారు. పచ్చ నోట్ల కోసం పచ్చటి పల్లె వాతావరణాన్ని విష సంస్కృతితో సర్వనాశనం చేస్తు, గుడివాడలోని కోడలి కన్వెన్షన్ సెంటర్లో క్యాసినోవా సెంటర్ను ఏర్పాటు చేసి, కోడలి నాని క్యాసినోవా నానిగా ,గడ్డం నాని గోవా నాని గా రూపాంతరం చెందారని తెలిపారు. పచ్చ నోట్ల కోసం కక్కుర్తిపడి కరోనా నటిస్తూ హైదరాబాదులో దాక్కొని గుడివాడ నడిబొడ్డున గుడారాలు ఏర్పాటు చేసిన అందర్నీ పక్కదారి పట్టిస్తూ కోట్లాది రూపాయల అక్రమార్జన సంపాదిస్తున్నా మంత్రి కొడాలి నాని అతని అనుచరులు చేస్తున్న ఆగడాలపై రాష్ట్ర డిజిపి ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డీజీపీ ఒకసారి వారి చత్రాన్ని చెక్ చేయించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో ఒక చిన్న పోస్ట్ పెడితేనే సీఐడీ పోలీసుల ద్వారా కేసులు నమోదు చేసి విచారణ చేయించే మీరు, దారుణంగా సంస్కృతి సంప్రదాయాలను పండగ ముసుగులో నాశనం చేస్తూ గుడారాలు ఏర్పాటు చేసి గుడిసేటి పనులు చేస్తున్న మంత్రి కొడాలి నాని పై అతని అనుచరులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దల అండదండలు లేకపోతే గుడివాడ నడిబొడ్డున గుడారాలు ఏర్పాటు చేసే దమ్ము ఎవరికైన ఉంటుందా? అని ప్రశ్నించారు. సజ్జల రామకృష్ణారెడ్డి కి సంచులు ఇస్తే ఏ పనైనా ఇట్టి అయిపోతుందని ప్రజలందరూ ఇదే చర్చించుకుంటున్నారని తెలిపారు. గత ఏడాది కొడాలి నాని చెరువులు వద్ద ఏర్పాటు చేసిన పేకాట శిబిరాలపై పోలీసుల దాడులు చేశారనే అక్కసుతోనే పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని ప్రభుత్వ పెద్దల మద్దతుతోనే గుడివాడ నడిబొడ్డున గుడారాలు ఏర్పాటు చేసి ఇలాంటి పనులు ప్రభుత్వానికి కనిపించట్లేదా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రం లో అభివృద్ధి అంటే క్యాసినోవా సెంటర్లు ఏర్పాటు చేయడం పేకాట శిబిరాలు నడిపించడం, చీర్ గర్ల్స్ తో చిందులు వేయించడమా.. ఈ రాష్ట్రం ఎటువైపు పోతుంది. పండగ ముసుగులో సంస్కృతి సంప్రదాయాలను సర్వనాశనం చేస్తున్నా మంత్రి కొడాలి నాని లాంటి వ్యక్తులను ప్రోత్సహిస్తూ ముందుకు వెళితే మీరు కూడా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సీఎంని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. మంత్రి కొడాలి నాని వారి అనుచరులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మహేష్ డిమాండ్ చేశారు.

## విజయవాడ 47వ డివిజన్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

- రిబ్బన్ కట్ చేసిన జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ పార్టీ అధ్యక్షులు వేంపల్లి గౌరీశంకర్ నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్ కార్యాలయాన్ని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. దేవుళ్ళ చిత్రపటాలకు జనసేన పార్టీ మహిళా నాయకులు అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు, నగర కమిటీ సభ్యులు పూజా కార్యక్రమం నిర్వహించారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మహేష్ మాట్లాడుతూ 47వ డివిజన్ నాయకులు అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారని, రాబోయే రోజుల్లో డివిజన్లో మరింత విస్తృతంగా ప్రజా సమస్యలపై పోరాడాలని, గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు నియోజకవర్గంలో పనిచేయాలన్నారు. అధికార పార్టీ నాయకులకు జనసేన పార్టీని చూస్తే భయంతో వణుకుతున్నారని, అందుకే జనసేన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కావాలనేవి వీఎంసి అధికారులను అడ్డం పెట్టుకుని తొలగిస్తున్నారని, ఇలాంటి పనులు ఎక్కువ రోజులు చేయలేరని తెలిపారు, రాబోయే రోజుల్లో ఇటువంటి తప్పుడు పనులు చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటామని, అవినీతి అక్రమాలు చేసే నాయకులను ఇప్పటికే ప్రజలు అసహ్యించుకుంటున్నారని, రాబోయే రోజుల్లో గెలుపు మనదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పెద్దలు కొప్పిశెట్టి వెంకటేశ్వరావు వ్యవహరించారు. 47వ డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీశంకర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం దృఢంగా పని చేస్తామని, డివిజన్ అధ్యక్షుడిగా నియామకం చేసినందుకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి అదేవిధంగా నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తజనోత్.మైనరబాబు, ఎరుపల్లి కనకరావు, చిట్ల.సతీష్, జిల్లెళ్ళ.అనిల్, చెవుల. శ్రీనుబాబు, రా.గోవింద్ ఆకారపు. విజయ కుమారి, మద్దాల. సంగీత, బంటుమిల్లి. రాంబాబు 47 డివిజన్ కార్యవర్గ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు1. వెన్న శివశంకర్2. కమల సోమనాథం, నగర కార్యదర్శి శనివారపు. శివ, నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మోబినా, కార్యదర్శిలు వేవిన.నాగరాజు, పాల.రజిని, ఆలియా. బేగం, సబింకర్.నరేష్, రాకీ గౌడ్, అమ్మ వారి ధార్మిక సేవ మండలి సభ్యులు బుద్ధన్. ప్రసాద్, కరిమి కొండ శివరామకృష్ణ, ఉదయ లక్ష్మి రెడ్డి, వివిధ డివిజన్ అధ్యక్షులు 38- తమ్మిన లీలా కరుణాకర్, 39- ఏలూరు సాయి శరత్ ,40-కూరాకుల సురేష్, 44- మల్లెపు. విజయలక్ష్మి ,45- బొమ్ము. రాంబాబు, 48- కొరగంజి. రమణ,37- సింగినంశెట్టి. రాము, 50- రెడ్డిపల్లి గంగాధర్,52- నల్లబెల్లి.కనకరావు,25- జగడం శ్రీనివాస్, 6- పెద్దిరెడ్డి. తిలక్, 62-భవాని ప్రసాద్,60- కుప్పల శ్రీనివాస, పుల్లిచేరీ.రమేష్, ముదన. స్టాలిన్, రాజు, మదన్, పోతిన.అదిత్, పండు, వడ్డే పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే పదవి విరమణ వయోపరిమితి పెంపుదల

**ఆమదాలవలస, (జనస్వరం) :** ఉద్యోగుల పదవీ విరమణ పెంచడం పై శ్రీకాకుళం జిల్లాలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి లోకనాథ్ అధ్యక్షతలో ఉద్యోగ సంఘాల అఖిలపక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, జనసేన నాయకులు ఆమదాలవలస నియోజకవర్గ ఇంఛార్జ్ పేడాడ. రామ్మోహన్ రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు పిఆర్సి అడిగితే పదవీ విరమణ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచుతాం అనడం సరికాదని ఈ నిర్ణయం వల్ల వేలాది మంది నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించిన కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యింది తప్పా! ఆచరణలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని చెప్పారు. సచివాలయ ఉద్యోగులకు కూడా నమ్మించి మోసం చేశారని మాట తప్పను మడమ తిప్పను అంటూనే సచివాలయ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారని సచివాలయం ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, ఎస్ఎఫ్ఐ నాయకుడు హరీష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, రవి రాధాకృష్ణ లతోపాటు విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కమిటీని నియమాకం

**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆమోదంతో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడిగా భవాని శంకర్ రామానాయుడుని నియమించడం విదితమే. పూర్తి స్థాయి శ్రీకాళహస్తి పట్టణ కమిటీ సభ్యులను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు డాక్టర్.పసుపులేటి హరిప్రసాద్ సూచనల మేరకు నియోజకవర్గ ఇంఛార్జి వినుత కోటా నియమించారు. పట్టణంలోని వినుత నివాస గృహం వద్ద పట్టణ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, నియామక పత్రాలను నూతనంగా నియమింపబడ్డ నాయకులకు అందజేశారు.



**కమిటీ సభ్యుల వివరాలు :** ఉపాధ్యక్షులుగా మ ణి క ం ఠ్, డాక్టర్ పవన్ బొక్కిశం, ప్రధాన కార్యదర్శులుగా షేక్ కరీముల్లా, రవి కుమా ర్ రెడ్డి, నగేష్, సురేష్, ప్రమోద్, కార్యదర్శులుగా సలీం, మున్నా, తేజా, ఖాదర్, సంయుక్త కార్యదర్శు లుగా గిరీష్, శేఖర్ రెడ్డి, చందు, సుబ్రమణ్యంలను నియమించారు.

## జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్ ఔదార్యం



**అనంతపురం (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ మరో సారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. సింగనమల నియోజకవర్గం నార్పల మండలంలో విలేకరిగా పనిచేస్తున్న ప్రహ్లాద ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టి.సి.వరుణ్ శనివారం స్థానిక కార్యాలయం లో విలేకరి ప్రహ్లాద కుటుంబ సభ్యులకు రూ 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కూడా ప్రహ్లాద కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లాలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 13 లక్షల మంది ఉద్యోగస్తులకు వెన్నుపోటు పొడిచిన సీఎం జగన్




- వేతన సవరణ అంటే జీతాలు పెరుగుతాయి కాని తగ్గుతాయా..?
- వేతన సవరణ ఐదేళ్లకు కాదని పదేళ్లకు పెట్టడం ఉద్యోగస్తులను వంచించడమమే..
- వేతన సవరణ పేరుతో ఉద్యోగస్తులకు నున్నగా గొరిగేసారు
- సీపీఎస్ రద్దు చేయమంటే చింతామణి నాటకం రద్దుచేశారు
- ఉద్యమం ఉద్యోగస్తుల చేతుల్లోకి వెళ్ళిపోయింది సంఘ నాయకులు చెప్తే వినే పరిస్థితులు లేవు.
- సంఘ నాయకులు సీఎం దగ్గర చప్పట్లు కొట్టి పది రోజులు కాకముందే ఉద్యోగస్తులు ఉద్యమంలోకి వచ్చారు.
- ఉద్యోగ సంఘాల నాయకులు వైఎస్ జగన్‌ని నమ్మి మోసపోయారు.
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్ బకాయిలు 5000 కోట్ల రూపాయలు ఎప్పుడు చెల్లిస్తారు.
- 30 వేల మంది ఉద్యోగస్తుల రిటైర్మెంట్ అయితే 14 వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 పెంచడం వాస్తవం కాదా.
- ఉద్యోగస్తులు ప్రావిడెంట్ ఫండ్ పై పెట్టుకున్న లోన్స్ 2400 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఏడాదిగా ఎందుకు చెల్లించలేక పోతుంది.
- అసుతోష్ మిశ్రా కమిటీ సిఫార్సులను ఎందుకు అమలు చేయడం లేదు
- ఉద్యోగస్తుల పోరాటానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మద్దతు ఉంటుంది

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ 13 లక్షల మంది ఉద్యోగస్తుల జీవితాలకు సీఎం వైఎస్ జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు, వేతన సవరణ తో జీతాలు పెరుగుతాయని ఎంత ఆశగా ఎదురు చూస్తున్న ఉద్యోగస్తుల ఆశలను అడియాశలు చేస్తూ జీతాలు తగ్గించి ఉద్యోగస్తులకు దారుణంగా మోసం చేశారని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రస్తుత విధానం వల్ల ప్రతి ఉద్యోగస్తునికి రెండు ఇంక్రిమెంట్లు తగ్గి జీతంలో పెద్ద ఎత్తున కోత పడుతుందని తెలిపారు, ఇంటి అద్దె పద్యంలో 16 శాతం కోత విధించడం దుర్మార్గమని దీనివల్ల ప్రతి ఉద్యోగస్తునికి సుమారు రెండు వేల నుంచి ఆరువేల రూపాయలు నష్టమని, ఫిట్మెంటు లో ఒక మెలిక పెట్టి బకాయిలను రద్దు చేసి ఉద్యోగస్తులే ఎదురు ఒక్కొక్కరు లక్ష నుంచి లక్షా 50 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగస్తులకు చెప్పడం నయవంచన కు గురి చేయడమేనని, సిపిఎస్ రద్దు చేయమంటే సిసిఎస్ నగర నగర భత్యాన్ని రద్దు చేశారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పి రెగ్యులరైజేషన్ చెయ్యకుండా కనీస వేతనం అమలు చేయకుండా రెండున్నర లక్షల మంది కాంట్రాక్టు ఉద్యోగస్తుల మోసం చేశారని, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు సమాన పనికి సమాన వేతనం అని చెప్పి కనీస జీతం గురించి మాట్లాడకుండా మొండి చేయి చూపించారన్నారు. ఈ ప్రభుత్వం ఏడాది 30 వేల మంది ఉద్యోగస్తులు రిటైర్మెంట్ అయితే 14 వేల కోట్లు రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాల్సి వస్తుందని అవి చెల్లించలేని పరిస్థితిలో పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 పెంచారని, గతంలో రిటైర్మెంట్ అయిన వారికి ఇంతవరకు ఐదు వేల కోట్ల రూపాయల బకాయి చెల్లించలేదన్నారు, అదేవిధంగా ప్రావిడెంట్ ఫండ్ పై ఉద్యోగస్తులు లోన్స్ పెట్టుకుంటే ఏడాది కాలం నుంచి 2400 కోట్ల రూపాయలు డబ్బులు చెల్లించలేని దుర్భర పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకు ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లైఫ్ ఇన్సూరెన్స్ బాండ్స్‌పై 5 వేల కోట్ల రూపాయల బకాయిలను ఉద్యోగస్తులకు ప్రభుత్వం చెల్లించలేక పోయిందని, ఇన్ని వేల కోట్ల రూపాయల ఉద్యోగస్తులు దాచుకున్న డబ్బుని వైఎస్ జగన్ ప్రభుత్వం ఏం చేసిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, వేతన సవరణ కోసం అసుతోష్ మిశ్రా కమిటీని వైఎస్ జగన్ ప్రభుత్వం నియాయమించింది, కానీ ఆ కమిటీ చేసిన సిఫార్సులను ఎందుకు బహిర్గతం చేయడం లేదో సమాధానం చెప్పాలని, ఈ అంశంపై ఉద్యోగ సంఘాల నాయకులు ఎన్ని సార్లు ప్రయత్నించినా ప్రభుత్వం లెక్కజేయకుండా సీఎస్ కమిటీని నియామకం చేసి వారి ఇష్టానుసారం వేతన సవరణపై నిర్ణయాలు తీసుకుంటూ ఉద్యోగస్తులను మోసం చేశారని, ప్రజా సంకల్ప యాత్రలో ఉద్యోగస్తులు ఎవరు జగన్‌ని హామీలు అడగకుండానే వారి ఇష్టానుసారం హామీలు గుప్పించి నేడు వాటిని అమలు చేయకుండా ఉద్యోగస్తులను దోషులుగా చిత్రీకరించే కుట్రలు చేస్తున్నారని సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు చింతామణి నాటకం రద్దు చేశారని, వేతన సవరణ పై పది రోజులు ముందు సీఎంని కలిసి చప్పట్లు కొట్టినా ఉద్యోగ సంఘ నాయకులు నేడు ఉద్యోగస్తులు ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో పాల్గొన వలసిన దుస్థితి వచ్చిందని వైఎస్ జగన్‌ని నమ్మి ఉద్యోగ సంఘ నాయకులు మోసపోయారని, ఉద్యోగస్తులే నేడు ఉద్యమాన్ని బలంగా ముందుకు నడిపిస్తున్నారని, ఉద్యోగస్తులు చేసే ఉద్యమానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

## ఉదయగిరి నియోజకవర్గంలో జనసేనలోకి వైసీపీ నాయకులు




**నెల్లూరు, (జనస్వరం) :** ఉదయగిరి నియోజకవర్గం జనసేన నాయకులు ఆల్లూరి రవీంద్ర నాయకత్వంలో ఆరు సంవత్సరాలుగా వైసీపీలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలోకి చేరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షులు సూచనలతో పార్టీలో వారికి గౌరవ స్థానాన్ని కల్పిస్తామని, ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ బలోపేతానికి తోడ్పడాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ ఉద్యోగస్తుల సరైన వేతనాలు కల్పించటం దగ్గర నుంచి కార్యకర్తలకు గౌరవ స్థానం ఇవ్వటం వరకు పని చేసే వారిని పూర్తిగా ఈ వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిషోర్ గునుకుల, సుధీర్ బద్దిపూడి, ఉదయగిరి నియోజకవర్గం నాయకులు అల్లూరి రవీంద్ర, నాయకులు సురేందర్ రెడ్డి, కిరణ్ కుమార్, తిరుపతయ్య, సురేష్, రామయ్య పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl